---

వీణలేని తీగను నీవులేని బ్రతుకును మోస్తూ జీవించలేను ముగిసిందని మరణించలేను ||2||

జీవించలేను... మరణించలేను...

మనసు నిన్నే వలచింది నన్ను విడిచి వెళ్లింది నిన్ను మరచి రమ్మంటే వీలుకాదు పొమ్మంది ॥2॥

మరువలేని మనసుకన్నా నరకమేముంది ఆ నరకమందే బ్రతకమని నా నొసట నువ్వేరాసింది ॥ వీణలేని||

వీణకేమి తీగ తెగితే మార్చుకుంటుంది తెగిన తీగకు వీణ ఎక్కడ దొరకబోతుంది

తీగ మారినా కొత్త రాగం పలకనంటుంది పాత స్మృతులే మాసిపోక బాధపడుతుంది

జీవించలేను... మరణించలేను...

బండబారిన గుండె నాది పగిలిపోదు చెదిరిపోదు నువ్వు పేర్చిన ప్రేమ చితిలో కాలిపోదు బూడిదికాదు

నిన్ను కలిసే ఆశలేదు నిజం తెలిసే దారిలేదు చివరికి నీ జీవితానికి చిటికెడంత విషం లేదు

జీవించలేను... మరణించలేను...

www.telugulyrics.org